క్లుప్తంగా

శ్రీశైలానికి పాదయాత్ర



చిన్నచింతకుంట: పల్లమర్రి నుంచి శివమాల ధారులు ఆదివారం శ్రీశైలానికి పాద యాత్ర చేపట్టారు. అంతకుముందు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుముడులు కట్టుకుని శివ నామస్మరణతో గ్రామంలో ఊరేగింపు చేశారు.

మైసమ్మ చెంత జనజాతర



నవాబుపేట: మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేయించి, మొక్కులు చెల్లించుకొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ చైర్మన్ కృష్ణయ్య, అధికారి మధనేశ్వర్ రెడ్డి తెలిపారు.

నిరుద్యోగ యువతను ఆదుకోవాలి



స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్రంలోని మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం బ్యాంకులతో లింకేజీ లేకుండా 100 శాతం సబ్సిడీ రుణాలు అందజేసి ఆదుకోవాలని ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన ఒబేదుల్లా కొత్వాల్‌ను ఆదివారం ఆయన నివాసంలో ఆల్‌మేవా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వహీద్‌షా, కోశాధికారి ఎండీ.రషీద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ.ఇష్రత్‌అలీ, మహ్మద్ అయూబ్, యూసుఫ్ బిన్ నాసర్, మహ్మద్ హకీం తదితరులు పాల్గొన్నారు.

రవి ప్రకాష్‌కు డాక్టరేట్



పాలమూరు: సామాజిక రంగంలో సేవ చేస్తున్నందుకు జిల్లాకు చెందిన న్యాయవాది జి.రవి ప్రకాష్‌కు తమిళనాడుకు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ప్రదానం చేశారు. సదరు యూనివర్సిటీ స్నాతకోత్సవం కార్యక్రమంలో రవి ప్రకాష్‌కు డాక్టరేట్ అందుకున్నారు. జిల్లా కోర్టులోని న్యాయవాదులు ఆయనను అభినందించారు.

పోలియోను తరిమేద్దాం



అడ్డాకుల మండలం శాఖాపూర్‌లో..



మహమ్మదాబాద్ ఇటుకబట్టీల వద్ద ..



జిల్లాకేంద్రంలో..



దేవరకద్రలోచుక్కల మందు వేస్తున్న ఈఓ సీత్యానాయక్

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

నవాబుపేట పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్స్ రామాంజనేయులు, నర్సింహరెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. 95 శాతం కార్యక్రమం పూర్తి కావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పీహెచ్‌సీలో మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండల అధికారి డాక్టర్ నవీన్‌చంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కాగా మండలంలో 8606 చిన్నారులకు గాను 8180 మందికి చుక్కల మందు వేసినట్లు వివరించారు.

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోనూ రాష్ట్ర పర్యవేక్షకులు కేంద్రాలను సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అర్బన్‌హెల్త్‌సెంటర్ డాక్టర్ శివకాంత్ ఉన్నారు.

కాంగ్రెస్ జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్.. క్రిస్టియన్‌కాలనీ 48వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ మణికుమారి తదితరులు ఉన్నారు. రాజేంద్రనగర్ సద్దల్‌గుండులో అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా పాల్గొన్నారు.

అడ్డాకుల, మూసాపేట మండలాల్లో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ మండల పరిధిలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శంకర్ ఆయా గ్రామాల్లో చిన్నారులకు చుక్కలు వేయించారు. మండల వ్యాప్తంగా 4 రూట్లతో 43 బూత్‌లకు 172 మంది సిబ్బందితో వెళ్లారు. డాక్టర్ జరీనా, వైద్యాధికారి రహీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలో డాక్టర్ రాహుల్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అప్పంపల్లిలో పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, తిరుమలాపురంలో మాజీ సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ పరిధిలో 5,618 మందికి గాను 5,335 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మున్సిపాలిటీలో చైర్మన్ బస్వరాజ్ గౌడ్, మద్దిగట్లలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, కొప్పెటలో వైస్ ఎంపీపీ నరేష్ గౌడ్, భూత్పూర్ చౌరస్తాలో జిల్లా ఎస్‌సీడీ అధికారి డా. సంధ్య కిరణ్మయి, మండల వైద్యాధికారి డా. అబ్దుల్‌రబ్ తదితరులు పాల్గొన్నారు.

గండేడ్ పరిధిలో జిల్లా ప్రోగ్రాం అధికారి జరీనా బేగం పర్యటించారు. కాగా 35 కేంద్రాల్లో 2,517 మందికి గాను 2,489 మందికి చుక్కలు వేసినట్లు మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ తెలిపారు. సీహెచ్‌ఓ రాములు తదితరులు ఉన్నారు.

జిల్లాకేంద్రం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డుల్లో ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ఆదివారం చిన్నారులకు పోలియోచుక్కల మందు వేశారు. ఇందులో భాగంగా 21వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్, ఏడో వార్డులో పరిధిలో కౌన్సిలర్ కట్టా రవికిషన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ దేవేందర్ జిల్లాకేంద్రంలోని టీడీగుట్ట ప్రాంతంలోని



జడ్చర్ల బస్టాండ్‌లో పోలియో చుక్కలు వేయిస్తున్న రాష్ట్ర పర్యవేక్షకులు

కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కోయిల్‌కొండలోని స్వామి వివేకానందచౌరస్తాలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఎస్‌ఐ రాఘవేందర్ చిన్నారులకు చుక్కలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ పరిధిలో 30 కేంద్రాల ద్వారా 2, 670 మందికి చుక్కలు వేసినట్లు వైద్యాధికారి శివకాంత్ తెలిపారు. మండల కేంద్రంలో కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి కృష్ణ,, ప్రోగ్రాం అధికారి శ్రీధర్‌రెడ్డి, డీఐఓ శంకర్, స్టేట్ టీమ్ నర్సింహరెడ్డి, రామాంజనేయులు తదితరులు పరిశీలించారు.

దేవరకద్ర పరిధిలో 2, 955 మందికి చుక్కలు వేశారు. మొబైల్ టీం ద్వారా 23 మందికి, ప్రయాణాలు చేస్తున్న వారికి సంబంధించి 152 మంది చిన్నారులకు డ్రాప్స్ వేశారు.

జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ భాస్కర్‌నాయక్ కేంద్రాలను తనిఖీ చేశారు. వైద్యాధికారి శరత్‌చంద్ర, సీహెచ్‌ఓ పరంకుశం, సూపర్‌వైజర్ చక్రపాణి,



అప్పంపల్లిలో..

రూట్ సూపర్ వైజర్ రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని పోచమ్మ దేవాలయం సమీపంలో కేంద్రంలో ఈఓ సీత్యానాయక్ చిన్నారులకు చుక్కల మందు వేశారు.

మండల ప్రత్యేక అధికారి బాబురావ్ బాలానగర్ పరిధిలోని కేంద్రాల్లో కార్యక్రమాన్ని పరిశీలించారు.



మద్దిగట్లలో..



టీడీగుట్టలో చుక్కలు వేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ దేవేందర్



కోయిల్‌కొండలో ఎస్‌ఐ రాఘవేందర్



దేవరకద్రలో..

శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశం

జడ్చర్ల టౌన్: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశం ఆదివారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రమేష్‌జీ పలు సూచనలు చేశారు. జిల్లా కార్యదర్శి కృష్ణాబాయ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్, శంకర్, రామకృష్ణ, మహేష్, తిరుపతి పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు ఇవ్వండి

జడ్చర్ల టౌన్: ప్రభుత్వం నూతన రేషన్‌కార్డులు జారీ చేయాలని గుడిసెవాసుల సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. పదేళ్లుగా రేషన్‌కార్డులు జారీ చేయకపోవడం వల్ల చాలామంది అనేక పథకాలను పొందే అర్హత కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఏటా అప్‌డేట్ చేసుకునే సౌకర్యం కల్పించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించండి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణ ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ బాబుమియా ఆదివారం జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికులు చాలీచాలని ఆదాయంతో ఇబ్బందులు పడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారని మంత్రికి తెలిపారు. ప్రభుత్వం తరపున ఏడాదికి రూ.12వేల ఆర్థికసాయం అందజేయాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గండేడ్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని లింగాయిపల్లి చింతగుట్ట సమీపంలోని వాగు వద్ద ఇసుక ట్రాక్టర్ ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందగా చర్యలు చేపట్టారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నటు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

విలీన మహాసభలకు తరలిన నాయకులు



దేవరకద్ర: ఖమ్మంలో మూడు రోజుల పాటు జరిగే కమ్యూనిస్టు పార్టీల విలీన మహాసభలకు దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం నుంచి ఆదివారం పలువురు సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు తరలి వెళ్లారు. దేశంలోని 18 రాష్ట్రాల నుంచి మూడు విప్లవ పార్టీలు ఒకే వేదికగా ఒక్కటవబోతున్నాయని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి సీహెచ్ రాంచందర్ తెలిపారు.

ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు కాంగ్రెస్‌వారే



మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య

జడ్చర్ల టౌన్: ఉదండాపూర్ ప్రాజెక్ట్ వ్యయం పెంచి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అవినీతికి పాల్పడ్డారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాట్లాడడం తగదని జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, బాదేపల్లి పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్ అన్నారు. ఆదివారం లక్ష్మారెడ్డి గృహంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్ సందర్శించటంతో ఆ ప్రాంత రైతులు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు. ప్రాజెక్ట్ ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెబుతారని, అలాగే పరిహారం పెంచి ఇస్తారని, ఆర్‌ఎన్‌ఆర్ ప్యాకేజీ గూర్చి ప్రకటిస్తారని భావించినా రైతులకు నిరాశే మిగిలిందన్నారు. విహార యాత్రకు వచ్చినట్లుగా.. వచ్చి వెళ్లారని ఆరోపించారు. ఉదండాపూర్ ప్రాజెక్ట్ నిర్మిస్తున్న సంస్థ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిదేనని, కర్వెన రిజర్వాయర్ నిర్మిస్తున్నది కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంస్థ అని గుర్తుంచుకోవాలన్నారు. ఉదండాపూర్ హనుమాన్ ఆలయం వద్ద అనిరుధ్‌రెడ్డి గ్రామస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. మురళీ, నాగిరెడ్డి, ఇంతియాజ్, వీరేశ్, కిరణ్, కౌన్సిలర్ సతీష్‌లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట



మహమ్మదాబాద్: గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తోందని డీసీసీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రాంలాల్‌లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో సీసీరోడ్డునిర్మాణ పనులను ప్రారంభించారు. అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కమతం శ్రీనివాస్‌రెడ్డి, విష్ణురెడ్డి, భరత్, నర్సిములు ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



బెల్టులు పొందిన విద్యార్థులతో మాస్టర్లు

మహబూబ్‌నగర్ క్రీడలు: కరాటే మార్షల్ ఆర్ట్స్‌ను నిరంతరం సాధన చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండొచ్చని జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ జి.క్రిష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఆదివారం సీనియర్ కరాటే మాస్టర్లు శివకుమార్, సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. క్రిష్ణయ్య చీఫ్ ఎగ్జామినర్‌గా వ్యవహరించారు. సీనియర్ మాస్టర్ శివకుమార్ మాట్లాడుతూ పరీక్షలో 20 మంది విద్యార్థులు ఎల్లో, నలుగురు డబుల్ ప్రమోషన్ ఆరెంజ్ బెల్టులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్లు పవన్, కల్యాణ్, రిష్విత్ తదితరులు పాల్గొన్నారు.

వానరాలతో కష్టాలు



రాజాపూర్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో కోతుల బెడద ప్రజలను వేధిస్తోంది. వానరాలు గుంపులుగా తరలివస్తూ సమస్యలు సృష్టిస్తున్నాయి. రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి తదితర గ్రామాల్లో సమస్య తీవ్రంగా ఉంది. కోతులు గుంపులుగా ఇళ్లలోకి చొరబడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. చిన్నారుల చేతుల్లో వస్తువులను ఎత్తుకెళ్తున్నాయని.. గాయపరుస్తున్నాయని వాపోతున్నారు. పాఠశాలల్లో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేస్తున్న సమయంలో దాడులు చేస్తున్నాయని చెబుతున్నారు. అదేవిధంగా రైతులకు సైతం వీటి నుంచి ఇబ్బందులు తప్పడంలేదు. చేతికొచ్చిన పంటలను నాశనం చేస్తుండడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులను అటవీ ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

గ్రామంలో వానరాల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇళ్లలోకి వచ్చి వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. ఎంతోమంది వాటి చేతిలో గాయపడుతున్నారు. పంటలను సైతం నాశనం చేస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించాం. ఆయన సానుకూలంగా స్పందించి.. వాటిని అటవీ ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరగా సమస్య పరిష్కరించాలి.

– వెంకట్‌రెడ్డి, రైతు, కల్లేపల్లి

విద్యార్థులను గాయపరుస్తున్నాయి

పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసే సమయంలో వానరాలు దాడులు చేస్తున్నాయి. వాటివల్ల విద్యార్థులు బయట ప్లేట్లు కడుక్కునేందుకు రావడానికి సైతం భయపడుతున్నారు. పలువురు వాటి దాడిలో గాయపడ్డారు. సమస్య త్వరగా పరిష్కరిస్తే బాగుంటుంది.

– సుజాత, ఉపాధ్యాయురాలు, కల్లేపల్లి

కేంద్రం పథకాలపై ప్రచారం

హన్వాడ: బీజేపీ మండల నాయకుడు రఘురాం గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దర్పల్లిలో మోదీ గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. సంబంధిత వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. ఇంటింటికీ వెళ్లి పథకాలపై ప్రచారం చేశారు. గడిచిన పదేళ్లలో మోదీ పాలనలో సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా ప్రయాస్ స్ఫూర్తితో సుపరిపాలన అందించారన్నారు. ప్రతి గ్రామానికి విద్యుత్, ప్రతి ఇంటికీ నల్లానీరు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే సాధ్యమైందన్నారు. నాయకులు శ్రీనుసాగర్, వినీత్‌గౌడ్, శేఖర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న నాయకులు

సమాజ నిర్మాణానికి నడుం బిగించాలి



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: నవసమాజ నిర్మాణానికి మహిళలు నడుం బిగించాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఎన్నో చట్టాలు రూపొందించినా వారిపై అక్కడక్కడా అఘాయిత్యాలు, అత్యాచారాలకు కొందరు పాల్పడటం తగదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సభ్యులు నాగభూషణం, మల్లికార్జున్, వినోద్‌కుమార్, రాజసింహుడు, మహిళా ప్రతినిధులు నాగశ్రీ, సరస్వతి, శివపార్వతి, శశిరేఖ, రేణుకాదేవి, ఊర్మిళ, రేణుక పాల్గొన్నారు.



మూసాపేటలో ..

ఉపాధ్యాయుల సమ్మేళనం



భూత్పూర్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలల్లో ఆదివారం ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో 2001–2005లో వీరు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. అప్పట్లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన వెంకట్‌రెడ్డిని పూలమాలలతో సత్కరించారు. రఘుపతిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, మురళీ, లక్ష్మయ్య, జగదీష్, సరళ, శాంతయ్య, శివాజీ, నారాయణ చారి, పూర్వ విద్యార్థులు విజయ్, కేశవులు, రాజు, దయానంద్, భీమ స్వామి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చిన్నచింతకుంటలో ఆనాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు

చిన్నచింతకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (1985–86 సంవత్సరంలో పదో తరగతి) పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాటి రోజులను గుర్తు చేసుకుని సరదాగా గడిపారు. నాటి ఉపాధ్యాయులకు సత్కరించారు. దశరథ్, కుర్మన్న, డేవిడ్, రఫియోద్దీన్, లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, మురళీధర్, నంబిరాజు పాల్గొన్నారు.

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (1992–93వ సంవత్సరం) పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. 74 మంది పూర్వ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాటి గురువులు మనోహర్ రావు, జగదీశ్వర్‌జీ, శంకరయ్య, శివరాములును సమ్మేళనానికి ఆహ్వానించి సత్కరించారు. ఎం.సురేష్, ముజాహిద్, రాములు, శ్రీనివాసులు, సత్యారెడ్డి, లక్ష్మణ్, భాస్కర్, మన్నెంకొండ, రమాదేవి, వాణిశ్రీ, కవిత, ఈశ్వర్‌జీ తదితరులు ఉన్నారు.